రవి చిత్ర ఫిలిమ్స్ సమర్పించు
రివాల్వర్ రాజా
దర్శకత్వం: కె.వి.ఎస్. కుటుంబరావు నిర్మాత: వై.వి.రావు
పూర్ణా రిలీజ్

తారాగణం

విజయలలిత — సత్యనారాయణ
విజయశ్రీ — రాజబాబు
జయశ్రీ టి. — త్యాగరాజు
జ్యోతిలక్ష్మి — రావు గోపాలరావ్
కవిత — జగ్గారావ్

రామదాస్ - మాధవస్
ఆజాద్ - శ్రీరాములు
యం. అప్పారావు

నేపధ్యగాయకులు :
పి. సుశీల, యల్. ఆర్. ఈశ్వరి, యస్. పి. బాలసుబ్రమణ్యం

నిర్మాత :
వై. వి. రావ్

దర్శకత్వం :
కె. వి. ఎస్. కుటుంబరావు

రవిచిత్ర ఫిలిమ్స్ సమర్పించు

రి వా ల్వ ర్ రా ణి

: సం క్షి ప్త క థ :

దొంగతనాలు, హత్యలు, దోపిడీలు ఉధృతంగా జరుగుతున్నాయి.

ఈ నేరాలన్నిటినీ ఒక క్రమ పద్ధతిలో జరిపిస్తున్నది విక్రమ్. అతనికి ముగ్గురు బావమరదులు. విక్రమ్ ఆనతిప్రకారం ఎలాంటి దుష్కార్యాన్నైనా అవలీలగా చేస్తున్నారు ఆ ముగ్గురు. నాగు, జగ్గు, శేషు.

చిన్నాజీ అనే యువకుడు ఆ దుష్ట చతుష్టయానికి లొంబడిపోయాడు. దోపిడీలు, హత్యలు చేయడంలో చిన్నాజీని ఉపయోగించుకుంటున్నారు. వాళ్ళ అమానుష కృత్యాలు కళ్ళారా చూసిన చిన్నాజీ ఆ బృందం నుంచి విడిపోదామని నిశ్చయించుకుంటాడు.

చిన్నాజీని అల్లారు ముద్దుగా పెంచి పెద్ద చేసుంది అతని అక్క-రాణి. తమ్ముడు దుస్సహవాసాలు పట్టి చెడిపోతున్నాడని ఆమె తెలుసుకుని గట్టిగా మందలిస్తుంది. చిన్నాజీ కూడా చెడు సహవాసాలను మానేస్తానని మాట ఇస్తాడు.

ఓనాడు రాత్రి, నాగు, జగ్గు, శేషులు ముగ్గురు ఒగర్చుకుంటూ, చిన్నాజీ ఇంటికి పరిగెత్తుకొస్తారు. పోలీసులు తమను తరముతున్నారని, అతి కష్టంమీద తప్పించుకు రాగలిగామని చెప్తారు. వాళ్ళు పారిపోడానికి, కారు, కొంత డబ్బు అవసరం. చిన్నాజీని వెళ్ళి ఆ ఏర్పాటు చేయమని బ్రతిమాలతారు. చిన్నాజీ వెళతాడు.

రాణి పడుకొని నిద్రపోతుంటుంది. నాగు, జగ్గు, శేషులు ఆమెను చూస్తారు. ఆమె యవ్వనం, శరీర సౌంకం వాళ్ళ నాకర్షిస్తాయి. ఆమెను నిర్బంధించి, బలవంతపెడుతున్న తరుణంలో చిన్నాజీ ఇంటికి తిరి

గొస్తాడు. కొదమ సింగంలా వాళ్ళ మీద ఉరుకుతాడు. నాగు, జగ్గు, శేషులు, చిన్నాజీని చితకబొడిచేస్తారు.

రాణి ఒడిలో చిన్నాజీ ప్రాణాలు విడుస్తాడు. తన తమ్ముణ్ణి చంపి, తన బ్రతుకునిరర్ధకం చేసిన దుండగుల మీద కక్ష కడుతుంది రాణి, పగ సాధిస్తానని ప్రతిజ్ఞ చేస్తుంది.

దుష్ట చతుష్టయం యొక్క ఉనికి తెలుసుకునే ప్రయత్నంలో పహిల్వాన్ మల్లు, కత్తుల కటారి, బాబుల్, ఆమెకు తారసపడతారు. వాళ్ళు ఆమెకు సహాయం ఉంటామని వెంట వస్తారు.

ఈలోపుగా, నాగు అతని అనుచరులు ఒక బ్యాంకును దోచుకోడానికి ప్రయత్నిస్తుంటారు. బ్యాంకు ఖజానాగదికి ఒక భూసొరంగం తవ్వించి, ఒక రాత్రికి రాత్రి మొత్తం నగదు, నగలు, కైవసం చేసుకోడానికి పన్నాగం పన్నుతాడు.

పరిస్థితులు అనుకూలించి, ఆ పన్నాగమంతా రాణికి తెలుస్తుంది. సమయానికి భూసొరంగంలో తన అనుచరులతో ప్రవేశించి, నాగును చంపి, కక్షసాధిస్తుంది.

అందమైన అమ్మాయిలు ఎక్కడ దొరికినా కొనడానికి సిద్ధంగా ఉన్నారు కొంత మంది మన దేశంలో ఉన్న మంచి యువతులను వెదికి అమ్మే ప్రయత్నంలో కొంత మంది సుందరాంగులను నిర్బంధించి ఉంచుతాడు జగ్గు. ఆస్థావరం తెలుసుకొని అక్కడ ప్రవేశిస్తుంది రాణి. ఆమె ఫలానా అని గుర్తు పట్టి ఆమెను రంపంతో ముక్కలు ముక్కలుగా కోసి చిత్రవధ చేయమని ఆజ్ఞాపిస్తాడు, విక్రమ్. కాని, పహిల్వాన్ మల్లు, కత్తుల కటారి అడ్డు పడి ఆమెను రక్షిస్తారు. తాను నిర్బంధించిన యువతులను తీసుకెళ్ళి, సముద్రపుటొడ్డున పడవలలో ఎక్కించి బేరం ఫైసలు చేస్తున్న సమయంలో, రాణి అపర కాళికా దేవిలా, ప్రత్యక్షమవుతుంది. జగ్గుని చంపి, యువతుల నందరను రక్షిస్తుంది.

ఒక సంవత్సరం క్రితం బంగారు ఇటుకల పెట్టె నొకదాన్ని దోచుకుంటుంది ఒకముఠా, ఆ రహస్యం ఒక్కడికే తెలుసు. వాణ్ణి విక్రమ్ ఖైదుచేసి, రహస్యం చెప్పమని హింసిస్తూంటాడు. బాధలు పడలేక ఖైదీ ఆ బావిని చూపించడానికి అంగీకరిస్తాడు. బంగారు ఇటుకలపెట్టెను భద్రంగా తీసుకురమ్మని శేషుని నియోగిస్తాడు విక్రమ్.

అప్పటికే, పహిల్వాన్ మల్లుని, కత్తుల కటారిని బంధించి ఉంచుతాడు శేషు. రాణి, వాళ్ళను తప్పించడానికి వచ్చినప్పుడు ఆ రహస్యం వింటుంది. తన అనుచరులను నిర్బంధంలోంచి తప్పించి పాడుబడ్డ బావి దగ్గరకు వెళుతుంది. బంగారు ఇటుకల పెట్టె తీసుకొని తిరిగివస్తుంటాడు శేషు. రాణి అతనికి తారసపడుతుంది. ఇద్దరికి భయంకరమైన పోరాటం జరుగుతుంది. రాణి, శేషుని చంపి తన కసి తీర్చుకుంటుంది. తన తమ్ముడు చిన్నాజీని చంపిన ముగ్గురు కిరాతకులమీద ఆ విధంగా పగసాధిస్తుంది.

బంగారు ఇటుకలపెట్టెను పోలీసులకు స్వాధీనం చేయాలని తీసుకుపోతుండగా, విక్రమ్ అనుచరులు అడ్డగించి, ఆ పెట్టెను లాక్కుపోతారు.

విక్రమ్ రహస్య గృహానికి చేరుకుంటుంది రాణి విక్రమ్ నిర్ఘాంతపోతాడు.

అతను పెంచుతున్న సింహాన్నొకదానిని ఆమె మీదకు వదులుతాడు విక్రమ్.

ఆ రహస్య గృహంలో బలగం పూర్తిగా హాజరులో ఉంది. రాణి తప్పించుకోగలదా? విక్రమ్ నెగ్గుతాడా? రాణి అనుచరులు, పహిల్వాన్ మల్లు, కత్తుల కటారి ఆమెను ఆదుకో గలుగుతారా? సింహపు పంజాలలో చిక్కిన రాణిగతి ఏమవుతుంది?

ఈ ప్రశ్నలన్నిటికి సమాధానాలు తెలుకోవాలంటే "రివాల్వర్ రాణి" ని వెండి తెరమీద చూడండి

పాటలు

పాట 1

రచన : ఆరుద్ర

పాడినవారు : యల్. ఆర్. ఈశ్వరి

లిల్లీ : రేయి చలిచలి – అహహ అహహ
హాయి గిలి గిలి – ఒహోహో ఒహోహో
రేగుతున్నది – వలపు ఆకలి
మోహమో – దాహమో
తీర్చుకో .... హ ||రేయి చలిచలి||

చరణం: నిషా కుషీల తమాషా – హుషారైన బల్ కులాసా
పడుచు వయసులో – అనుభవించరా
వయసు తిరిగి రాదురా ||రేయి చలిచలి||

2వ చ : సరాగ మాడే వయ్యారం – పరాసికాలే వినోదం
ముసిలి నీతులు – లెక్కచేయకు
మోజుతీర్చుకోరా ||రేయి చలిచలి||

3వ చ : ఇవాళ సుఖమే ఖరారు – సుఖించువాడే నవాబు
సవాలుచేస్తే జవాబున్నది
స్వర్గమంటే – ఇదే ||రేయి చలిచలి||

పాట 2

రచన : ఆరుద్ర

పాడినవారు : యల్. ఆర్. ఈశ్వరి

హేయ్

పల్లవి : కనుగీటి రమ్మంటె – అంత సులువుగ వస్తానా
సొగసంతా ఇమ్మంటె – అంత తేరగ ఇస్తానా
మనసైతె వస్తానోయ్ – మజాలు చేస్తానోయ్ ||కనుగీటి||

1వ చ : పొగరూ వగరూ వయసుందీ
నా పొంకంలో బింకంలో హాయుందీ
మిఠారి మేను - అహా అహా
కఠారి పదును - ఒహో ఒహో
చిటారు కొమ్మల మిఠాయి పొట్లం
చెంగున దాగుందీ ॥కనుగీటి॥

2వ చ : పొంగే పరువాలు కావాల - ఈ రంగేళి ఒడిలోన వాలాలా
ముసి ముసి నవ్వే - ఆహాఆహా
గుసగుసలాడు - ఒహో ఒహో
ముద్దూ మురిపెం ముచ్చట తీర
ఇద్దరముండాలోయ్ ॥కనుగీటి॥

పాట 3 రచన : వీటూరి

పాడినవారు : L.R. ఈశ్వరి & S. P. బాలసుబ్రమణ్యం

మగ : (బాబుల్) హాయ్ !
ఆడ : (బుల్ బుల్)! ఊ!

మగ : అహా హై

ఆడ : ఎ హె హే

మగ : పు....పు....పు....పువ్వులరెమ్మా! - ముద్దుల గుమ్మా
కుస్తీ కి వస్తావా! గునాసారి గున్నమ్మా!

ఆడ : ఆయ్! తెగ కొయ్య కోయ్! - చెయ్ వెయ్యకోయ్!
ఒక్క దెబ్బకే నీరుకారి
పోతావోయ్! హాహాయ్! - ఏమి నీ బిడదు....?

మగ : ఆఁ !

ఆడ : ఎందుకీ పొగరు....?

మగ : అయ్యో !

ఆడ : తగ్గించు నీ జోరు .... లింగు లిటుకు, లింగయ్యా!

ఆడ : పి....పి....పి....పి....పిటపిటలాడే నా పిక్కబలం చూశావా!

మగ : అయ్యో! చూస్తూనే ఉన్నాగా!

ఆడ : పిటపిటలాడే నా పిక్కబలం చూశావా!
ఒకసారి నాతోటి ఉడుం పట్టు పడతావా!

మగ : హాహా! కడవంత గుమ్మడైన కత్తికెపుడు లోకువే!
కొండంత అమ్మడైన – మగవాడికి తక్కువే!

ఆడ : "సై"య్యంటినోయ్ ! – రమ్మంటినోయి !
నీజబ్బ సత్తువెంతుందో – చూస్తానోయ్!

మగ : ఆ హా హా హా – పువ్వుల రెమ్మా!
ముద్దుల గుమ్మా ! – కుస్తీకి వస్తావా !
గునాసారి గున్నమ్మా !

ఆడ : ఏమి నీ జబరు ....?

మగ : ఆఁ !

ఆడ : ఎందు కీపొగరు

మగ : ఒహో !
తగ్గించు నీజోరు .... లింగు లిటుకు
లి....లి....లి....లింగయ్యా !

మగ : వ....వ....వ....వస్తాదు
లెందరినో తుక్కు తుక్కు చేశానే – బస్తీ మే సవాల్
బస్తీలో రౌడీగా – బలాదూరు – తిరిగానే
అయ్యో ! – అబ్బా !

ఆడ : ఆయాసం ఎక్కువా: – అనుభం తక్కువా !
సవాలు చేస్తావా ! – సలాములే పెడతావా !

మగ : కరుణించవే – శరణంటినే – కరుణించవే

ఆడ : అయ్యో !

మగ : శరణంటినే –అబ్బ !

ఆడ : ఊహు !

మగ : నా ఒళ్ళంతా పచ్చడైపోయిందే!

ఆడ : ఆహాహా! ఏమి నీ జబరు!

మగ : ఆహాఔ! ఎందుకీపొగరు

మగ : ఆహాఔ

ఆడ : తగ్గించు నీజోరు – లింగు లిటుకు లింగయ్యా!

మగ ఆ హా హా హా ॥పువ్వుల రెమ్మ॥
నా రమణి ముద్దుల గుమ్మా
నా రమణి ముద్దుల, గు....గు....గుమ్మా....అమ్మా !

పాట 4 రచన : ఆరుద్ర
పాడినవారు : P. సుశీల అండ్ బృందం

రాణి : ఇదుగో ఇటు చూడరా ! – మదిలో మదిలేదురా
వలపు రగిలింది – వయసు పొంగింది
ఆపుకోలేను లాలించరా – ఇదిగో ఇటుచూడరా ! ॥ఇదిగో॥
మత్తు మత్తుగా
వయారముంది – ముద్దుముద్దుగా
సరాగమాడూ – మత్తు మత్తుగా

సరాగ మాడూ – నన్ను మురిపించి
నవ్వించి కవ్వించరా ! ॥ఇదుగో॥

2వ చ : ఒంపు సొంపులా – చలాకిపిల్ల
ఇంపు చేయగా – పరాకు ఏలా ?
మనసు ఉయ్యాల జంపాల
ఊగించరా ! ॥ఇదుగో॥

పాట 5 రచన : ఆరుద్ర
పాడినవారు : యల్. ఆర్, ఈశ్వరి

ఏయ్ !

పల్లవి : నీలోన నీటుంది – నాలోన గోటుంది
నీ మీద మోజుందిరా ! – నా మోజు ఈరోజు
నేదాచుకోలేను – నాముద్దు చెల్లించరా ! ॥నీలోన నీటుంది॥
అందగాడా! ఆఆ! ఆశలేదా –
అందగాడా! హాహా! ఆశలేదా!
లాలలల్లలలా – హాహాహాహా
లాలలల్లలలా

1వ చ : అందం నా చందం – నిన్ను బంధించమన్నాయిరా !
సొగసు లేత వయసు – నీకు అందించ నున్నానురా! ఆ!
తీయని రేయి – చేయకు జాగు
చెలరేగి సయ్యాటలాడి

ఓ రందగాడా – ఆశ లేదా
అందగాడా ఆఆ ఆశలేదా !

2వ చ: నువ్వు నీనవ్వు
మత్తునాలోన కలిగించెరా
నేను నామేను
నేడు నీ సొమ్ము కావాలిరా ॥ ఆ ॥

ముచ్చట తీర, నచ్చిన హాయి
మురిపించి కవ్వించి కరిగించు
ఓరందగాడా ఆశలేదా !
అందగాడా హాహా ఆశలేదా! ॥నీలోన నీటుంది॥

అందగాడా ఆశలేదా
ఆశలేదా – ఆశలేదా
ఆశలేదా – ఆ !

కాంతి ప్రెస్, విజయవాడ–2. ఫోన్ : 5474

సాంకేతిక నిపుణులు

కథ	శ్రీమతి వై. వసంతిరావ్
మాటలు	ఆరుద్ర
పాటలు	ఆరుద్ర, వీటూరి
ఫోటోగ్రఫీ	పి. దేవరాజ్
సంగీతం	సత్యం
కళ	చలం
నృత్యం	హీరాలాల్
స్టంట్స్	కె. మాధవన్
ఎడిటింగ్	మార్తాండ్
శబ్దగ్రహణం: రికార్డింగ్	ఎస్. పి. రామనాధన్ (గోల్డెన్)
రీరికార్డింగ్	డి. మోహన్‌సుందరం (వీనస్ కంబైన్స్)
దుస్తులు	బి. నారాయణరావు
మేకప్	ఎ. రామకృష్ణ, ఎన్. నారాయణ
ప్రొడక్షన్ మేనేజర్లు	ఆర్. దొరై, వి. సుందరం
స్టిల్స్	గంగాధరరావు
ప్రెస్‌పబ్లిసిటీ	నవరంగ్
పబ్లిసిటీ	గంగాధర్
సహకార దర్శకుడు	కత్తుల గోపాలకృష్ణ
ఎడిటింగ్ సహాయకుడు	ఎస్. గోపాలరెడ్డి
స్టూడియో	శారద

విడుదల : ఆంధ్ర, నైజాం, సీడెడ్ :-
పూర్ణా పిక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్.
మైసూర్ : సుధాచిత్ర – బెంగుళూరు